యాదగిరీశుడికి సోలాపూర్ పట్టువస్త్రాలు

యాదగిరిగుట్ట, మార్చి 4 : యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మహారాష్ట్రలోని సోలాపూర్‌కు చెందిన చాట్ల ప్యాట్నీ సెంటర్ యజమానులు చాట్ల పుష్ప – వెంకటేశ్, ఆశ్విని – లక్ష్మీకాంత్ దంపతులు సుమారు రూ.3లక్షల విలువ చేసే పట్టు వస్త్రాలను బహూకరించారు. మంగళవారం స్వామివారి పటపత్ర శాయి అలంకారం ముందు పట్టువస్త్రాలు ఉంచి ఆలయ ఈఓ భాస్కర్‌రావుకు అందజేశారు. పదేండ్లుగా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు, పవిత్రోత్సవాలు, జయంత్యుత్సవాలకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్నట్లు చాట్ల ప్యాట్నీ సెంటర్ యజమానులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు నల్లన్‌థీఘళ్ లక్ష్మీనరసింహాచార్యులు, టీటీడీ దేవస్థానం అడ్వైజరీ కమిటీ సభ్యుడు వడ్లోజు వెంకటేశ్ పాల్గొన్నారు.

వృద్ధుల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవీలత

వృద్ధాశ్రమంలో వృద్ధులతో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవీలత

భువనగిరి కలెక్టరేట్, మార్చి 4 : వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.మాధవీలత అన్నారు. పట్టణంలోని రాయగిరి సహృదయ అనాథ వృద్ధాశ్రమాన్ని మంగళవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులతో మాట్లాడి, ఆశ్రమంలో అందుతున్న సేవలపై అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట మానసిక ఆరోగ్య వైద్యుడు ప్రీతిస్వరూప్ ఉన్నారు.

ప్రజా సమస్యలపై నేటి నుంచి పోరుయాత్ర

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

సమావేశంలో మాట్లాడుతున్న జహంగీర్

భువనగిరి అర్బన్, మార్చి 4 : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో నేటి నుంచి ఈ నెల 30వరకు పోరుయాత్ర నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. పట్టణంలోని సుందరయ్య భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఏర్పడి 8సంవత్సరాలు అవుతున్నా కనీసం మౌలిక వసతులు కల్పించలేదన్నారు. ఇప్పటికీ బస్వాపూర్ రిజర్వాయర్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, రూ.300 కోట్లు ఖర్చు చేస్తేనే మిగిలిన పనులు పూర్తవుతాయని తెలిపారు. గంధమల్ల రిజర్వాయర్‌కు నిధులు మంజూరయ్యాయని చెబుతున్నా పనులు ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళనకు నిధులు కోరడంలో, కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో కేంద్ర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు మొద్దు నిద్రలో ఉన్నారని విమర్శించారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో ఇప్పటికీ పూర్తిస్థాయి వైద్యం అందడం లేదన్నారు. హామీలు అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందన్నారు. జిల్లాలో అనేక చోట్ల పంటలు ఎండిపోతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పోరుయాత్రలో భాగంగా ఈ నెల 27, 28, 29 తేదీల్లో తాసీల్దార్ కార్యాలయాల ముట్టడి, ఏప్రిల్ రెండో వారంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట 48గంటల మహాధర్నా చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనూరాధ, జిల్లా నాయకులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, మాయ కృష్ణ, గడ్డం వెంకటేశ్ పాల్గొన్నారు.

'పద్మశాలీల మహాసభలను విజయవంతం చేయాలి'

మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

ఆలేరు టౌన్, మార్చి 4 : హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ నెల 9న నిర్వహించే 17వ అఖిల భారత పద్మశాలి సంఘం, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలను విజయవంతం చేయాలని ఆసు యంత్రం సృష్టికర్త చింతకింది మల్లేశం అన్నారు. పట్టణంలోని తన నివాసం వద్ద సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో మనవాటా కోసం ఉద్యమించాలన్నారు. చట్టసభల్లో పద్మశాలీలకు ఒక్క సీటు కేటాయించడం బాధాకరమన్నారు. చట్టసభల్లో పద్మశాలీల వాణి వినిపించినప్పుడే సమాజంలో సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సంఘం ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్‌కుమార్, నాయకులు బింగి వైకుంఠం, చింతకింది రవి పాల్గొన్నారు.

పద్మశాలి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆ సంఘం నాయకులు

రాజాపేట, మార్చి 4 : హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ నెల 9న నిర్వహించనున్న 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ పోస్టర్‌ను మండల కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశం మాట్లాడుతూ సభకు పద్మశాలి కులబాంధవులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బోగ హరినాథ్, బింగి వైకుంఠం, శ్రీధర్, బొద్దుల నగేశ్, గాడిపల్లి శ్రవణ్‌కుమార్, సిద్ధిరాములు, శ్రీశైలం, గోపాల్, లక్ష్మీనారాయణ, నారాయణ, వెంకటేశ్, శ్రీను, సాయి కృష్ణ, నరహరి పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్



ఎంఈఓ గోపాల్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతికుమార్, నాయకులు

మోత్కూరు, మార్చి 4 : మున్సిపాలిటీలోని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘించి ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో ఏంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పూర్తి కాకముందే, పది పరీక్షలు నిర్వహించక ముందే తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి విద్యార్థులను అడ్మిషన్ల కోసం బలవంతం చేస్తున్నారన్నారు. ఈ వ్యవహారాన్ని అరికట్టాలని కోరారు. విద్యార్థి నాయకులు చందు, లోకేశ్ పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ ఫీజులో 25శాతం రాయితీ : మున్సిపల్ కమిషనర్

భువనగిరి అర్బన్, మార్చి 4 : 2020లో వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్ఆర్ఎస్ కోసం రిజిష్టర్ చేసుకున్న ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లిస్తే అందులో 25శాతం రాయితీ కల్పిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ జి.రామలింగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 2020కి ముందు అనుమతిలేని లేఅవుట్లలో 10శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి, మిగతా కాని వాటికి కూడా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌తోపాటు ఎల్ఆర్ఎస్ రుసుంలో 25శాతం రాయితీ పొందగలరని పేర్కొన్నారు. ఈ నెల 31వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారికే ఇది వర్తిస్తుందని తెలిపారు.

ఆర్థిక సాయం

రామన్నపేట, మార్చి 4 : మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ రామకృష్ణ కొన్ని నెలల క్రితం మృతిచెందాడు. ఫొటోగ్రాఫర్స్ యూనియన్ రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల ఆధ్వర్యంలో రామకృష్ణ కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించి రూ.2,33,100 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమిడి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు బోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి హరిరెడ్డి, కోశాధికారి తునికి దశరథ, గౌరవాధ్యక్షులు బొమ్మగాని గణేశ్, కీసర దశరథ, మండల గౌరవాధ్యక్షుడు గణేశ్, నాయకులు యాదయ్య, ఉపేందర్, అశోక్‌బాబు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- టెలీ కాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం చేసిన కలెక్టర్ హనుమంతరావు

టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, మార్చి 4 : నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్ నుంచి మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు పరీక్షల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. జిల్లాలోని 29 పరీక్ష కేంద్రాల్లో 6,208 మంది ఫస్టియర్, 6,350 మంది సెకండియర్ విద్యార్థులు.. మొత్తం 12,558 మంది పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు 29మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 29శాఖల అధికారులు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించినట్లు చెప్పారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. గ్రామీణ విద్యార్థులకు సమయానుకూలంగా బస్సులు నడిపించాలని, నిర్ణీత సమయానికి ప్రశ్నాపత్రాలు కేంద్రాలకు చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోస్టల్ అధికారులు ప్రశ్నాపత్రాలను జాగ్రత్తగా తరలించాలని, విద్యార్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు, పోలీస్ బందోబస్తు నిర్వహించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో ఇంటర్మీడియట్ విద్యాధికారి రమణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్రమ ఫౌతిని రద్దు చేయాలి

- తమ భూమిని వేరొకరికి రిజిష్టర్ చేశారని తాసీల్దార్ కార్యాలయం వద్ద బాధితుల ధర్నా

తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రామకిష్టయ్య కుటుంబ సభ్యులు

గుండాల, మార్చి 4 : అక్రమ ఫౌతిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని నూనెగూడెం గ్రామానికి చెందిన కప్పరి కృష్ణారెడ్డి మంగళవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి పేరున ఉన్న వ్యవసాయ భూమిని తమ కుటుంబ సభ్యులకు కాకుండా ఇతర వ్యక్తులకు రెవెన్యూ అధికారులు అక్రమంగా ఫౌతి విరాసత్ చేశారన్నారు. దానిని రద్దు చేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితుడి వివరాల ప్రకారం.. మండలంలోని నూనెగూడెం గ్రామానికి చెందిన కప్పరి రామకిష్టయ్య 2017లో మరణించాడు. ఆయన పేరున గుండాల రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.450లో 0.08 గుంటలు, 451లో 0.15, 200లో 0.08 గుంటల భూమి ఉన్నది. రామకిష్టయ్యకు కప్పరి సత్యనారాయణ, కప్పరి కృష్ణారెడ్డి, ఇందిరమ్మ వారసులుగా ఉన్నారు. సదరు భూమిని వారసులకు తెలియకుండా నూనెగూడెం గ్రామానికి చెందిన మలిపెద్ది రజిత తానే వారసురాలినని 0.31 గుంటల భూమిని 2022లో రెవెన్యూ అధికారులతో కలిసి ఫౌతి విరాసత్ చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రామకిష్టయ్య వారసులు తాసీల్దార్ కార్యాలయంలో 2023 జనవరి 29న రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా వారు పట్టించుకోలేదు. ఫౌతి జరిగినట్లు తమకు నిజ ప్రతులు ఇవ్వాలని కోరినా ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కప్పరి రామకిష్టయ్య నుంచి మలిపెద్ది రజితకు ఫౌతి జరిగిన తర్వాత ఆమె నుంచి మలిపెద్ది సంజీవరెడ్డికి 0.08 గుంటలు, గందె నర్సయ్యకు 0.08 గుంటలు సేల్ డీడ్ ద్వారా విక్రయించారు. సంజీవరెడ్డి 0.08 గుంటల భూమిని తిరిగి తూనం రమేశ్‌కు విక్రయించారని బాధితులు ఈసీలు చూపుతూ తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై డిప్యూటీ తాసీల్దార్ నీలిమ వివరణ కోరగా.. తాసీల్దార్ జలకు మారి సెలవులో ఉన్నారని, ఫౌతి విషయం తనకు సోమవారం తెలిసిందని అన్నారు. ఉన్నతాధికారులను సంప్రదించి రెండు రోజుల్లో డాక్యుమెంట్ వివరాలు అందజేస్తామని, పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తామని చెప్పారు. కాగా, గుండాల రెవెన్యూ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారిందని, మారుమూల మండలంపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం

చౌటుప్పల్ మోడల్ స్కూల్‌లో హాల్‌టికెట్ నంబర్లు వేస్తున్న అధ్యాపకులు

యాదగిరిగుట్ట, మార్చి 4 : నేటి నుంచి ఈ నెల 25వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు, ఉపాధ్యాయులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతి గదుల్లో మంగళవారం హాల్ టికెట్ నంబర్లు వేశారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు సీఎస్ బలరాం, డీఓ అరుణకుమారి తెలిపారు. ఉదయం 8:30లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు చెందిన 168 మంది ఫస్టియర్, 194 మంది సెకండియర్ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు.

భూదాన్ పోచంపల్లి : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 262మంది, తెలంగాణ మోడల్ స్కూల్లో 309 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.

చౌటుప్పల్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, ప్రతిభ, గాయిత్రీ కళాశాలల్లో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన 1,045 మంది ఫస్టియర్, 996 మంది సెకండియర్ విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.

7న రామానంద సంస్థలో జాబ్‌మేళా

భూదాన్ పోచంపల్లి, మార్చి 4 : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో గల స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో బ్లూ ఓసియన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న ఉదయం 10గంటలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్ఆర్ లక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి చదివిన స్త్రీ పురుషులకు హైదరాబాద్ (ఆదిభట్ల, కొంగరకలాన్)లోని ప్రముఖ మొబైల్ కంపెనీల్లో, పురుషులకు తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ప్రముఖ ఏసీ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడనని పేర్కొన్నారు. వేతనం రూ.14,500 నుంచి 16,500 వరకు, రొటేషన్ షిఫ్ట్, ఉచిత బస్సు, భోజన సదుపాయం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న యువతీ, యువకులు ఈ నెల 7న ఉదయం 10గంటలకు స్వామి రామానంద తీర్థలో జరిగే జాబ్‌మేళాకు హాజరు కావాలని సూచించారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

వలిగొండ, మార్చి 4 : మండలంలోని నాగారం గ్రామం వద్ద టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అరూరు గ్రామానికి చెందిన బోగారం వెంకటయ్య (60) మంగళవారం గొల్నెపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంపై మరో వ్యక్తితో కలిసి బయల్దేరాడు. నాగారం గ్రామ సమీపంలో అతివేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం వెనునక కూర్చున్న వెంకటయ్య రోడ్డుపై పడ్డాడు. అతని పైనుంచి టిప్పర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. టిప్పర్‌ను అతి వేగంతో, అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారణమైన పల్లపు శ్రీశైలంను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగంధర్ తెలిపారు.

గడ్డి చెట్లు దగ్ధం

మంటలను అదుపులోకి తెస్తున్న ఫైర్ సిబ్బంది

మోటకొండూర్, మార్చి 4 : మండలంలోని కాటేపల్లి గ్రామ పరిధిలో గల ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ కెమికల్ కంపెనీ ఆవరణలో మంగళవారం ఎండిన గడ్డికి ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని చెలరేగాయి. దీంతో గడ్డి చెట్లు దగ్ధమయ్యాయి. చెట్లు కాలుతున్నట్లు గమనించిన కంపెనీ సిబ్బంది వెంటనే ఆలేరు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఆస్తి నష్టం జరుగలేదని ఎస్ఐ నాగుల ఉపేందర్, ఫైర్ సిబ్బంది తెలిపారు.

స్కూల్ గేమ్స్ కార్యదర్శిగా దశరథరెడ్డి

భువనగిరి కలెక్టరేట్, మార్చి 4 : జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శిగా కందాడి దశరథరెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా యువజన, క్రీడల అధికారి కె.ధనుంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు జగన్, పీడీలు, పీఈటీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ యువజన సంఘం నూతన కమిటీ

భూదాన్ పోచంపల్లి, మార్చి 4 : పట్టణంలోని హస్తినాపురం కాలనీలో బాబు జగ్జీవన్‌రావ్ యువజన సంఘం నూతన కమిటీని వ్యవస్థాపక అధ్యక్షుడు పోతగల దానయ్య, గౌరవాధ్యక్షుడు పెద్దల యాదయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోతగల సతీశ్, ఉపాధ్యక్షులుగా చెరుకు సుధాకర్, కొమ్ము సందీప్, ప్రధాన కార్యదర్శిగా గ్యార సందీప్, కోశాధికారిగా పడిగల సురేశ్, సాంస్కృతిక కార్యదర్శిగా కొమ్ము గణేశ్, నల్ల శ్యామ్, సహాయ కార్యదర్శిగా పోతగల నరేందర్, పెద్దల శివ, క్రీడల కార్యదర్శిగా పెద్దల భాను ఎన్నికయ్యారు.

యాదవ మహాసభ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్

భూదాన్ పోచంపల్లి, మార్చి 4 : అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని దంతూరు గ్రామానికి చెందిన మాకోలు శ్రీనివాస్‌యాదవ్ నియమితులయ్యారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సుక్కల సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకతీతంగా 18 శాతం ఉన్న యాదవులకు అవకాశం కల్పించాలని, ఇందుకోసం యాదవులంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గండు జంగయ్యయాదవ్, ముత్యాల వెంకటేశ్‌యాదవ్, ఉడుతల శంకర్‌యాదవ్, శ్రీరామ్ సాయియాదవ్, శ్రీనివాస్‌యాదవ్, మహిపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

వలిగొండ, మార్చి 4 : మండలంలోని నాగారం గ్రామంలో తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇంటి యజమాని మైసోళ్ల సత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. అనారోగ్యంతో ఉన్న బంధువును పలుకరించడానికి ఆదివారం ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లామన్నారు. మంగళవారం చుట్టుపక్కల వాళ్లు ఫోన్ చేసి ఇంటి దర్వాజ తీసి ఉందని, కోతులు వంట సామాన్లు పడేస్తున్నాయని తెలిపారన్నారు. వెంటనే ఇంటికి వచ్చి చూడగా.. దర్వాజ తీసి ఉందని, ఇంట్లోని వస్తువులన్నీ చిందర వందరగా పడిఉన్నాయని, బీరువాలో ఉంచిన లక్ష రూపాయలు, తులం బంగారం, 40 తులాల వెండి కనిపించకపోవడంతో చోరీకి గురైనట్లు గుర్తించామని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు పరిశీలించి క్లూస్ టీమ్‌కు సమాచారం ఇచ్చారు. దుండగుల వేలి ముద్రలను సేకరించి విచారణ చేస్తున్నట్లు క్లూస్ టీం బృందం సభ్యులు తెలిపారు.

పీఆర్‌టీయూ టీఎస్ నాయకుల సంబురాలు

సంబురాలు జరుపుకొంటున్న నాయకులు

తుర్కపల్లి, మార్చి 4 : నల్లగొండ – వరంగల్ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి విజయం సాధించడంతో మంగళవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆ సంఘం నాయకులు విజయోత్సవ సంబురాలు జరుపుకొన్నారు. ఒకరికొకరు స్వీట్లు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు ఆశెట్టి విష్ణు, ప్రధాన కార్యదర్శి సంపత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్ పాల్గొన్నారు.

వినియోగదారులకు మంచి సేవలు అందించాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి కలెక్టరేట్, మార్చి 4 : మీ సేవ నిర్వాహకులు తప్పిదాలకు తావు లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండి మంచి సేవలు అందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని మీ సేవ నిర్వాహకులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి మీ సేవ అన్నారు. ఇందులో భాగంగా వికలాంగుల కోసం నూతనంగా వచ్చిన యూడీఐడీ (యూనిక్ డిజబులిటీ ఐడెంటిటీ కార్డు) పోర్టల్‌పై అవగాహన కలిగించారు. మీ సేవలో చేసే దరఖాస్తుల్లో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. వినియోగదారులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని, అదనపు రుసుం వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, మీ సేవ ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయికుమార్, మీ సేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలి

- జడ్పీ సీఈఓ శోభారాణి

ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ శోభారాణి

వలిగొండ, మార్చి 4 : వేసవిలో మండల ప్రజలకు నీటి కష్టాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జడ్పీ సీఈఓ శోభారాణి సంబంధిత అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని, 2025–26 సంవత్సరానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలతోపాటు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నాగారం గ్రామ పరిధిలో నర్సరీని సందర్శించి నర్సరీల్లో నీటి కొరత లేకుండా చూసుకొని మొక్కలను కాపాడాలన్నారు. ఆమె వెంట ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఎంపీఓ కేదారీశ్వర్, పంచాయతీరాజ్ ఏఈ సందీప్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

- గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర